# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 153. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.26.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## హైదరాబాద్‌లో చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:చిన్నారులను విక్రయిస్తున్న ముఠాను మాల్కాజ్‌గిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు మీడియాకు వెల్లడించారు. నిందితులు గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి నలుగురు చిన్నారులు రక్షించి,11 మందిని అరెస్ట్ చేశారు. నిందితులు కోలాక కృష్ణవేణి, దీప్తి, గౌతం సావిత్రి దేవి, శ్రవణ్‌కుమార్, ఆమ్ గోత్ శారదా, సంపత్‌కుమార్‌గా గుర్తించారు. పిల్లల్ని కొనుగోలు చేసిన నాగ వెంకట పవన్ భగవాన్, రమా శ్రావణి, వినయ్ కుమార్, స్వాతి, రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితులనుంచి11 ఫోన్లు, రూ. 5వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరు రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్నారులను విక్రయించినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు.

## ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా మ్యాచ్ రద్దు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరుగుతున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో నేడు కీలక మ్యాచ్ రద్దయింది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరగాల్సిన గ్రూప్-బి లీగ్ మ్యాచ్ వర్షార్పణం అయింది. ఈ మ్యాచ్ కు ఆతిథ్యమిస్తున్న రావల్పిండిలో వర్షం పడుతుండడంతో మ్యాచ్ ను రద్దు చేశారు. కనీసం 20 ఓవర్ల మ్యాచ్ జరిపేందుకు కూడా పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్ ను రద్దు చేస్తున్నట్టు రిఫరీ ప్రకటించారు. ఈ నిర్ణయంతో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా చెరో పాయింట్ పంచుకున్నాయి. గ్రూప్-బి పాయింట్ల పట్టిక చూస్తే దక్షిణాఫ్రికా, ఆసీస్ చెరో 3 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్ ఇంకా ఖాతా తెరవలేదు. గ్రూప్-ఏ నుంచి భారత్, న్యూజిలాండ్ ఇప్పటికే సెమీస్ చేరిన సంగతి తెలిసిందే. ఆతిథ్య పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు వరుస ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించాయి.

# లైఫ్‌సైన్సెస్ పాలసీ తెస్తాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: "హైదరాబాద్ నగరాన్ని కొత్త ఆవిష్కరణలు, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య 10 ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఐదు లక్షలకుపైగా కొత్త ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశంలోనే మొట్ట మొదటి 'లైఫ్ సైన్సెస్ పాలసీ'ని అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా దీన్ని అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును ఏర్పాటు చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపా యాలు అభివృద్ధి చేస్తాం." అని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన బయో ఆసియా సదస్సు-2025ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంగళవారం ప్రోత్సహించాలనే దార్శనికతతో తమ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్ వివరించారు. రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీ సామర్థ్యం గల స్టేట్‌గా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఫార్మా రంగం అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోందని వివరించారు. ఏఐ, క్వాంటమ్, రోబోటిక్స్ సాయంతో వైద్య రంగం రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. ఇక్కడి ఎకో సిస్టమ్ అంతర్జాతీయ కంపెనీలను ఆహ్వానిస్తోందని పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించే రాష్ట్రంగా తెలంగాణ మారిందని గుర్తు చేశారు. "అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పనకు రాష్ట్రం కేరాఫ్‌గా నిలిచింది. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాల్లో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు తెలంగాణ రెడ్ కార్పెట్ పరుస్తోంది. చిన్న పరిశ్రమల నుంచి భారీ పరిశ్రమల వరకు అనేక రాయితీలను అందిస్తున్నాం. ఈ అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టండి" అని సదస్సులో పాల్గొన్న ప్రతినిధులను సీఎం కోరారు.

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి కల్పనలో లైఫ్ సైన్సెస్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రత్యక్షంగా 51వేల మందికి, పరోక్షంగా 1.5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని వివరించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య, మానవ వనరులను అభివృద్ధి




చేసేందుకు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. పరిశ్రమల ఏర్పాటు తోనే ఆగిపోకుండా వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న జనరిక్ మందులు, వ్యాక్సిన్లలో తెలంగాణ వాటా రోజురోజుకీ పెరుగుతోందని వ్యాఖ్యానించారు. దాదాపు 200కు పైగా దేశాలకు ఏటా ఐదు బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ 2025ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిసిషన్ హెల్త్ రీసెర్చ్ (ప్రిసైస్) సింగపూర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ. పాట్రిక్ టాన్‌కు బహూకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, దేశ, విదేశాలకు చెందిన సంస్థలతో పాటు ఆ రంగంలో నిపుణులు, నిష్ణాతులు, తెలంగాణ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

11 కంపెనీలతో ఒప్పందాలు

బయో ఆసియా సదస్సు మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం 11 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. గ్రాన్యూల్స్, ఆర్బిక్యులర్, ఐజాంట్, బయోలాజికల్ ఇ, విర్చో, విరూపాక్ష, జూబిలెంట్, విమ్టా, అరజెన్, భారత్ బయోటెక్, సాయి లైఫ్ సైన్సెస్‌లు తమ పెట్టుబడులను పెట్టేందుకు అంగీకరించారు. కాగా ఇప్పటికే గ్రీన్ ఫార్మా సిటీలో 6 కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి.

# జర్నలిస్టులకు ఇండ్లస్థలాలివ్వాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (రిజిస్టర్డ్ నెంబర్ బి-2794) (హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధం) సభ్యత్వ నమోదు కార్యక్రమం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే)లో మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెచ్‌యూజే అధ్యక్షుడు బి అరుణ్ కుమార్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు జర్నలిస్టులకు హెచ్‌యూజే సభ్యత్వాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య మాట్లాడుతూ టీడబ్ల్యూజేఎఫ్ అనుబంధ సంఘంగా కొనసాగుతున్న హెచ్‌యూజే చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నెలరోజులపాటు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తున్నాయని అన్నారు.



హైదరాబాద్ నగరంలోని జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పనిచేసే సంఘం హెచ్‌యూజే మాత్రమేనని వారు ఉద్ఘాటించారు. అర్హులైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆరోగ్య కార్డులను ఇవ్వాలనీ, అన్ని ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్ట్ బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలని సూచించారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాలనీ, అందుకోసం ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. హెచ్‌యూజే అధ్యక్షుడు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం హెచ్‌యూజే నిరంతరం పోరాడుతున్నదని అన్నారు. సమస్యలపై జరిగే పోరాటాల్లో జర్నలిస్టులు భాగస్వామ్యం కావాలని కోరారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టులకు అండగా ఉండేది ఈ సంఘమేనని చెప్పారు. హెచ్‌యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం వచ్చేనెల25 వరకు కొనసాగుతుందని వివరించారు. హైదరాబాద్‌లో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలోటీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె నిరంజన్, హెచ్‌యూజే ఉపాధ్యక్షులు వి కిష్టయ్య, సంయుక్త కార్యదర్శులు ఎం జీవన్ రెడ్డి, కె నర్సింహా, అచ్చిన ప్రశాంత్,కార్యవర్గ సభ్యులుపివిజయ, ఎండీ నిస్సార్, కె వెంకటస్వామి, పురుషోత్తం, సభ్యులు రమాదేవి, ఆర్ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఎం శ్రీనివాస్, ఖుర్షీద్, సునీల్ యాదవ్, లక్ష్మినారాయణ, సంతోష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని బడుల్లో 'తెలుగు' తప్పనిసరి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లోనూ తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లో కూడా తెలుగు సబ్జెక్టును అమలు చేయాల్సిందేనని ఆదేశించింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2025-26 విద్యాసంవత్సరంలో తొమ్మిదో తరగతి, 2026-27 విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా బోధించాలని కోరారు. సీబీఎస్ఈ సబ్జెక్టు జాబితా ప్రకారం సింగిడి (ప్రామాణిక తెలుగు) స్థానంలో వెన్నెల (సులభమైన తెలుగు)ను ప్రవేశపెట్టామని తెలిపారు. మాతృభాష తెలుగును రాష్ట్రంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్‌తోపాటు గుర్తింపు పొందిన సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, ఇతర బోర్డు యాజమాన్యాల్లోని పాఠశాలల్లో కూడా తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశించారు. 2018, మార్చి 30న చట్టం 10 ద్వారా ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం వివిధ కారణాల వల్ల తెలుగు భాషను పూర్తిస్థాయిలో పాఠశాలల్లో అమలు చేయలేదని తెలిపారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం తెలుగు భాషను రాష్ట్రంలో తప్పనిసరిగా అమలు చేయాలనే సంకల్పంతో చర్యలను చేపట్టిందని వివరించారు. అందులో భాగంగానే సీబీఎస్ఈ యాజమాన్యాల బోర్డుతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరంలో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు తెలుగు బోధించి పరీక్షలను నిర్వహించామని నిర్ణయించామని పేర్కొన్నారు. తెలుగును సరళీకృత విధానంలో బోధించి చదువుకునే వారి అభిరుచి పెంచుతూ చదువును కొనసాగించడానికి సులభతర తెలుగు వాచకం వెన్నెలను పాఠ్యాంశంగా తొమ్మిది, పదో తరగతి సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ యాజమాన్యాల్లో పరీక్షలను నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారని




తెలిపారు. సులభమైన తెలుగును అమలు చేయడం ద్వారా మాతృభాషేతర విద్యార్థులకు అలాగే ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలో విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సులభమైన తెలుగును అమలు చేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులకు సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ ఇతర బోర్డు పాఠశాలల్లోని విద్యార్థులకు తొమ్మిది, పదో తరగతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని వివరించారు. 2025-26 విద్యాసంవత్సరం ఆయా యాజమాన్యాల్లో విధిగా తెలుగు భాషా బోధనా, పరీక్షల నిర్వహణ ఒకటి నుంచి పదో తరగతి వరకు జరగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి చిన్నారెడ్డి వ్యాఖ్యలే నిదర్శనం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్ రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి చేత రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారనీ, ఓట్లు కొనుగోలు చేసే క్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు రూ.5 నుంచి రూ.10 లక్షల వరకు ఇచ్చారని చిన్నారెడ్డి బయటపెట్టారని హరీశ్‌రావు చెప్పారు. ఈ విషయంపై ఈడీ, సీబీఐ, ఐటీ, ఎన్నికల కమిషన్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్ ఐతే ఈడీ ఒక్క నోటీస్ ఇవ్వలేదని గుర్తుచేశారు. సుమోటోగా తీసుకొని కేసులు ఎందుకు పెట్టడం లేదు? అని ప్రశ్నించారు. వెంటనే కేసులు పెట్టి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పోలీసులు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటి కాపలాదారులుగా మారిపోయారని విమర్శించారు.

కోదండరాం మాట్లాడరెందుకు?

ఎల్ఆర్ఎస్ స్కీంను ఉచితంగా అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వసూళ్లు చేస్తుంటే కోదండరాం ఎందుకు మౌనంగా ఉన్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎల్ఆర్ఎస్ కట్టవద్దని ఆయన కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కతో పాటు ప్రొఫెసర్ కోదండరాం ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మంత్రి హోదాలో అబద్ధాలా?

ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు సంబంధించి



బీఆర్ఎస్ హయాంలో తవ్వకాలు జరపలేదంటూ రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. 11.48 కిలోమీటర్లు తవ్వినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉత్తమ్ సహచర మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు కూడా తనతో పాటు ఎస్ఎల్బీసీ సొరంగం వద్దకు వచ్చారనీ, అలాంటి కృష్ణారావు కూడా తానా అంటే తందానా అంటూ అబద్ధాలాడుతున్నారని చెప్పారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో 230 కిలోమీటర్ల టన్నెల్ తవ్వి పూర్తి చేశామనీ, ఎస్ఎల్బీసీ సెట్‌లో అనేక సాంకేతిక సమస్యలున్నా 12 కిలోమీటర్లు పూర్తి చేసినట్టు తెలిపారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు ,15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లలో ,21 పంప్ హౌస్, 203 కిలోమీటర్ల టన్నెల్, 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ లు, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెన్, 141 ఎంసీల నీటి సామర్థ్యం. 530 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేయడం. వీటన్నిటీ సమాహారమని తెలిపారు. అలాంటి కాళేశ్వరంలో ఒక్క బ్యారేజీలో ఒక్క బ్లాకు పిల్లర్ కుంగితే నానా యాగి చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో ఖమ్మంలో పెద్ద వాగు ప్రాజెక్టు కొట్టుకుపోయిందనీ, సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందనీ, పాలమూరు ప్రాజెక్టులోని వట్టెం పంప్ హౌజ్ నీట మునిగిందని చెప్పారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఓటర్లు బుద్ధి చెప్పాలి

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి చూపించిన బీజేపీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హరీశ్ రావు కోరారు. దేశవ్యాప్తంగా 156 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి తెలంగాణకు ఒక్క కాలేజీ ఇవ్వలేదనీ, పాప్ కార్న్ నుంచి నిత్యావసర వస్తువుల వరకు జీఎస్టీ వేసి వేధిస్తున్న బీజేపీ అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

మెరుగైన అభ్యర్థికి ఓటేయండి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు కాకుండా మెరుగైన అభ్యర్థులకు ఓటేసి ఎన్నుకోవాలని హరీశ్ రావు పిలుపునిచ్చారు. రైతుబంధు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పొందిన యాజమాన్యం, సిబ్బంది, కళ్యాణలక్ష్మి, తులం బంగారం, ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, వెంటనే పెండింగ్ డీఏలు, ఆరు నెలల్లో పీఆర్సీ, నిరుద్యోగ భతి వస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయాలనీ లేదంటే ఓడించాలని సూచించారు. కేఆర్ఎంబీ మొదటి సమావేశంలోనే రాష్ట్ర ప్రాజెక్టులను ఆ బోర్డుకు అప్పగించారని ఆయన విమర్శించారు.

# వికలాంగుల అభివృద్ధికి కృషి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వికలాంగులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా కృషి చేస్తున్నామని సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ చెప్పారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండర్‌ను ఆమె మంగళవారం హైదరాబాద్‌లోని సెర్ప్ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వికలాంగునికి యూడీఐడీ కార్డు అందించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఉపాధి హామీ చట్టం కింద జాబ్ కార్డులు జారీ చేసి 150 రోజులు పని కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఎన్‌హెచ్‌సీ డైరెక్టర్ మైత్రియి, ఎన్‌పీఆర్‌డీ అధ్యక్షులు కె వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ, నాయకులు భాగ్యలక్ష్మి, ఎ లక్ష్మి, మంగమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు, ఆయాల సమస్యలపై చర్చలు

రాష్ట్రంలో మండల మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్‌హెచ్‌సీ కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలకు వేతనాలు పెంచాలని ఎన్‌పీఆర్‌డీ నేతలు సెర్ప్ సీఈవోను కోరారు. వారు ఎదుర్కొ ంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ రాష్ట్రంలో పని



చేస్తున్న కార్యకర్తలు, ఆయాలకు అంగన్‌వాడీ టీచర్, ఆయాలకు చెల్లిస్తున్న వేతనాలతో సమానంగా వేతనాలను పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రతి నెలా ఒకటిన వేతనాలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్‌హెచ్‌సీలలో పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరుపున గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా నని హామీ ఇచ్చారు. ప్రతి ఎన్‌హెచ్‌సీ సెంట ర్‌కు పిల్లలను రవాణా చేయటానికి ఆటో లు మంజూరు చేస్తా మని తెలిపారు. పెండింగ్ వేతనాలు వారం రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

# దక్షిణ కాశీగా పిలవబడుతున్న కదిలే పాపేశ్వరాలయం..

## పరశురాముడు స్థాపించిన పుణ్యక్షేత్రం........

## శివరాత్రి రోజు మొక్కులు తీర్చుకోవడానికి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు......

## పదమూడు వందల చరిత్ర గల శ్రీ శ్రీ శ్రీ మాత అన్నపూర్ణ కదిలే పాపారేశ్వర స్వామి దేవస్థానం...



దట్టమైన అడవి ప్రాంతంలో నిర్మించబడిన హరిహర మాక్షేత్రం



పదేంది రకాల చెట్లతో మహా వంట వృక్షం



ఆవు మూతి గుండం

ఆవు మూతి గుండం



ద్వారా పలుకులు



గజస్తంభం



అన్నపూర్ణ మాత



కదిలే శివలింగం

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 25 అమృత్ తెలంగాణ దిలావర్పూర్ మండలంలోని కదిలి గ్రామ సమీపంలో సయాద్రి పర్వత శ్రేణుల మధ్య పెద్ద ఆలయంలో శ్రీశ్రీశ్రీ మాత అన్నపూర్ణ పాప హరేశ్వర స్వామి దేవస్థానము దాదాపు 13 సంవత్సరాల క్రితం నిర్మించబడినది ఇక్కడి శాసనముల ద్వారా తెలియచున్నది ఈ దేవస్థానం ఆవరణలో శ్రీశ్రీశ్రీ మాత అన్నపూర్ణ ఆలయం కూడా స్థాపించబడియున్నది ఈ సమీపంలో సప్త ఋషి స్థాపితమైన ఏడు గుండాలు నిర్మించడం జరిగింది కోనేరు యందు స్నానం ఆచరించినచో సర్వరోగములు చేసిన పాపములు నశింపబడతాయని మరియు సప్త ఋషి గుండాల యందు గల నీరును వ్యవసాయ క్షేత్రాల్లో పంటలపై చల్లినచో పంటలకు సోకిన చీడపీడలు నశించి అధిక దిగుబడులు వస్తాయని ఇక్కడి భక్తుల నమ్మకం ముఖ్యంగా స్వామి ముఖం పడమరి దిశా వైపు ఉన్నందున ఈ దేవాలయాన్ని దర్శించినచో భక్తుల జన్మకల శని నివారణ తొలుగునని భక్తుల నమ్మకం మరియు అమ్మవారి ముఖం చూపు దక్షిణం వైపు ఉన్నందున దీనిని దక్షిణ కాశీగా పిలువబడును ఈ దేవాలయాన్ని దర్శించిన వారికి యమగండం బాధలు తొలగునని ఇక్కడి భక్తుల నమ్మకం ఈ దేవస్థానం సమీపంలో 18 రకాల చెట్లతో కూడిన ఒక మాహ వంట వృక్షం కలదు దీని చుట్టూ ప్రదక్షణాలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం ముఖ్యంగా ప్రతిరోజు బ్రహ్మ ముహూర్తాన శ్రీ స్వామివారి లింగం యందు కదలికలు జరుగునని అందుకే ఈ దేవాలయానికీ కదిలే పాప హరేశ్వరుడు అని భక్తులు అంటారు ప్రతి సంవత్సరం శివరాత్రి నాడు మహారాష్ట్ర దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి సన్నిధిలో ఒక్క పొద్దులతో జాగారం నిర్వహిస్తారు

# బైంసా ఎక్సైజ్ కార్యాలయం పై ఏసీబీ దాడులు......

## పట్టుబడ్డ మహిళా ఎస్సై కానిస్టేబుల్.......



ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఎక్సైజ్ ఎస్సై కానిస్టేబుల్

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 25 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో మంగళవారం ఎక్సైజ్ సిఐ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రాత్రి 7 గంటల సమయంలో దాడి. సుభాష్ గౌడ్,అనే కల్లు వ్యాపారి వద్ద లంచం తీసుకుంటు ఎక్సైజ్ ఎస్సై నిర్మలతో పాటు కానిస్టేబుల్ సుజాతలు రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి చిక్కారు

# పీఏసీఎస్ సేవలు ప్రశంసనీయం..

బెజ్జంకి :అమృత్ తెలంగాణ: రైతులకు పీఏసీఎస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని నాబార్డు బృందం సభ్యులు కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ భవనాన్ని నాబార్డు బృందం సభ్యులు సందర్శించి భవన నిర్మాణం,సీఎస్సీ, దీర్ఘకాలిక,స్వల్పకాలిక,వ్యవసాయ రుణాలు, ఎరువులు,రైతులకు వ్యవసాయ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాల వంటి వివరాలు తెలుసుకున్నారు. చైర్మన్ తన్నీరు శరత్ రావు సారథ్యంలో నిర్మించిన నూతన పీఏసీఎస్ భవన నిర్మాణం,ప్రెట్రోలు బంకుల నిర్వహణపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. అనంతరం పాలకవర్గం సభ్యులు బృందం సభ్యులను శాలువ కప్పి సన్మానించి అబినందనలు తెలిపారు. నాబార్డు మేనేజర్లు రమేశ్ బాబు,సీసీ హరియన్, సీడీ నిధి తివారి, బీసీజీ కన్సల్టెంట్ ఆర్యన్ సక్సేనా,టీఎస్ఆర్ఓ కామేశ్వర్ రావు,డీడీఎం జయ ప్రకాశ్, దిలిప్ చంద్ర, డీజీఎం సత్య ప్రసాద్, పాలక వర్గ సభ్యులు తిరుపతి రెడ్డి, నరేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, బాలనర్సు, రాజేశం, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ దుర్గప్రసాద్, సీఈఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ కు పాలాభిషేకం



ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు పాలాభిషేకం చేస్తున్న రైతులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ కు పాలాభిషేకం ప్రకటించిన మద్దతు కందుల విక్రయించుకోవడానికి నిర్ణయించిన పరిమితి పెంపు కోసం ఆదిలాబాద్ ఎమ్మెల్యే ప పాయల్ శంకర్ చేసిన కృషి మేరకు మంగళవారం కిసాన్ మోర్చా నాయకులు మార్కెట్ ఆవరణలో పాయల్ శంకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కందులు 3.31 క్వింటాళ్ల కంటే ఎక్కువ కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకొనిపోవడంతో పాటు పరిమితిని ఆరు క్వింటాళ్లకు పెంచాలని కోరారు స్పందించిన మంత్రి వెంటనే ఆదేశాలు జారీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు పరిమితి పెంపునకు కృషి చేసిన కృతజ్ఞతగా ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దయాకర్ మయూర్ చంద్ర వెంకన్న నరేందర్ రవీందర్ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డికి ప్రాధాన్యత ఇవ్వండి

అమృత్ తెలంగాణ: బెజ్జంకి : కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా వుట్కూరీ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇధ్వాలని టీపీసీసీ సభ్యుడు, మానకొండూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. సోమవారం మండల పరిధిలోని అయా గ్రామాల్లోని ప్రభుత్వ మ,ప్రయివేట్ పాఠశాలలను స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సందర్శించి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, నాయకులు ఒగ్గు దామోదర్,లింగాల శ్రీనివాస్, శానగొండ శరత్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బండిపెల్లి రాజు, మచ్చ కుమార్, పులి సంతోష్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, అయా గ్రామాల పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

# సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెంబుర్ని గ్రామ కమిటీ ఎన్నిక



సమత ఫౌండేషన్ నూతన గ్రామ కమిటీ సభ్యులు

నర్సాపూర్ జిఫిబ్రవరి25 నర్సాపూర్ జి మండలం లోని టెంబుర్ని గ్రామంలో మంగళవారం సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమత ఫౌండేషన్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగాఎస్చంద్రయ్య,ఉపాధ్యక్షులుగా సాయిబాబ ,జనరల్ సెక్రటరీఎస్అశోక్,సెక్రటరీఅనంతుల నరేష్, కోశాధికారి తోటనరేష్,సభ్యులు భోజన్న, బ్యాగరి భోజన్న,గాడి గంగన్న, ఎస్కేఫారుక్, బొర్రరవితేజఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అనిల్ కుమార్ తో పాటు సభ్యులు ముత్యం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన ఆనందిత ఫౌండేషన్ సభ్యులు



ఎమ్మెల్యే రామారావు పటేల్ ను తన నివాసంలో సన్మానిస్తున్న ఆనందిత ఫౌండేషన్ సభ్యులు

నిర్మల్: జిల్లా బైంసా ఫిబ్రవరి 25 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో మంగళవారం ఆనందిత ఫౌండేషన్, నిర్మల్ ఆధ్వర్యంలో ముధోల్ ఎమ్మెల్యా పవర్ రామరావు పటేల్ కు ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది. ఇంపాక్ట్ ప్రోగ్రామ్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా, ఈ ప్రోగ్రాంను పూర్తి సహకారంతో ముందుకు తీసుకెళ్లిన ఎమ్మెల్యే కు వాదేకర్ లక్ష్మణ్, మిమెంటో అందజేసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే రామరావు పటేల్, మాట్లాడుతూ, సమాజానికి మంచి మార్గదర్శనం అందించే విధంగా ఇంపాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించిన వాదేకర్ లక్ష్మణ్, సేవలను ప్రశంసించారు. యువత, విద్యార్థులకు నూతన దిశను చూపించే కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో

విశ్వత్వేస్ ట్రైనింగ్ / కౌన్సెలింగ్ సర్వీసెస్ వ్యవస్థాపకులు, ప్రముఖ మానసిక నిపుణులు శ్రీహరి తిరునగరి, ప్రకాశ్ పర్వాజీ, మహిపాల్, నరహరి నాయక్, రాజేశ్ బాబు, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సతీష్, నగరం నారాయణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత పంచ సూత్రాలు బ్యాంక్ లావాదేవీలు ఇన్సూరెన్స్ పథకాలపై స్వయం సహాయక సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం.



అమృత్ తెలంగాణ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత పంచ సూత్రాలు ఇన్సూరెన్స్ పథకాలు పుస్తక నిర్వహణ బ్యాంకు లావాదేవీలపై బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో టీజీబి బోథ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్షేత్ర అధికారి ప్రతాప్ మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలికి ఆర్థిక అక్షరాస్యత బ్యాంక్ లావాదేవీలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలికు పంచ సూత్రాలంటే ప్రతి నెల క్రమం తప్పకుండా సంగం సమావేశం ప్రతినెలా పొదుపులు సంఘంలో ఉండాలి చిన్న అప్పు వసూలు తిరిగి వసూల్ అయిన రుణాలను సంఘాలకు అపురూపంలో చెల్లించడం కర్మం తప్పకుండా అదే సమావేశంలో పుస్తక నిర్మాణం ఈ పంచ సూత్రాలు ప్రతి ఒక్క సంఘ సభ్యురాలు తెలిసి ఉండాలని మహిళలని మీ కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవిత బీమా పథకాలు బ్యాంకు నుంచి అమలు చేస్తున్న ఈ మా బతకాలపై ప్రతి ఒక్క సంఘ సభ్యురాలికి అవగాహన ఉండాలని ప్రతి ఒక్కరూ అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ పథకాలలో చేరాలని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని. వారి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా అవగాహన కలిగి ఉండాలని బయటవారి నుంచి ఫోన్ చేసి ఓటిపి చెప్పమంటే ఎవరు చెప్పకూడదని ఓటిపి చెప్తే మీ అకౌంట్లో ఉన్న డబ్బులన్నీ ఖాళీ అవుతాయి . ఎవరు అడిగినా ఎవరికి కూడా ఓటిపి చెప్పకూడదని మహిళలని కోరారు. తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం జేజే బి వై పి ఎం ఎస్ బి వై అటల్ పెన్షన్ యోజన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ తదితర ఇన్సూరెన్స్ చేసుకుంటే జీవితానికి ఒక భద్రత ఉంటుందని ప్రతి ఒక్క మహిళ వారితో పాటు వాటి కుటుంబ సభ్యులను కూడా ఈ జీవిత బీమా ఇన్సూరెన్స్ పథకంలో చేర్పించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో బోథ్ ఏపీఎం మాధవ్ సీసీలు సంజీవ్ విజయలక్ష్మి సుభద్ర శకుంతల అకౌంటెంట్ సర్వేశ్వర్ ఆపరేటర్ అశోక్ జ్యోతి వర్మ స్వయం సహాయక సంఘం లీడర్లు వివో ఏలు లక్ష్మీ విరంజన సంగీత రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల ధన్నూర్ ప్రధానోపాధ్యాయులు గారు పీఎస్ హెచ్ఎం ప్రమోషన్ పొందిన తర్వాత వినూత్న కార్యక్రమాలు,



అమృత్ తెలంగాణ న్యూస్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల ధన్నూర్ ప్రధానోపాధ్యాయులు గారు పీఎస్ హెచ్ఎం ప్రమోషన్ పొందిన తర్వాత అక్కడ చేస్తున్నటువంటి వినూత్న కార్యక్రమాలు, పచ్చదనం పరిశుభ్రత, అలంకరణ పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మండలంలోని పాఠశాలను అభివృద్ధి పరుస్తున్న రావుల శంకర్ ను పి ఆర్ టి యు బోథ్ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బిక్క గంగయ్య గారు, మండల అధ్యక్షులు ఆర్టీవి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ సంఘ స్వామి గారు పాల్గొన్నారుమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ధన్నూర్ బి ప్రధానోపాధ్యాయులు గారు పీఎస్ హెచ్ఎం ప్రమోషన్ పొందిన తర్వాత అక్కడ చేస్తున్నటువంటి వినూత్న కార్యక్రమాలు, పచ్చదనం పరిశుభ్రత, అలంకరణ పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మండలంలోని పాఠశాలను అభివృద్ధి పరుస్తున్న రావుల శంకర్ ను పి ఆర్ టి యు బోథ్ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బిక్క గంగయ్య , మండల అధ్యక్షులు ఆర్టీవి ప్రసాద్ , మండల ప్రధాన కార్యదర్శి శ్రీ సంఘ స్వామి పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి




మావల మండలంలో ఎమ్మెల్సీ ప్రచారం చేస్తున్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గ్రామస్తులను చిరునవ్వుతో మాట్లాడిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ , మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి గారికి మద్దతుగా ఈ రోజు మావల మండలంలోని మావల గ్రామంలో, ఆదిలాబాద్ పట్టణంలోని 12వ వార్డు న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రులను కలుసుకుని మొదటి ప్రాధాన్యత ఓటువేసి నరేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నరేందర్ రెడ్డి తన ఎస్నో విద్యాసంస్థల్లో వేలాదిమందికి విద్యను అందించి వారి ఉన్నత స్థితికి బాటలు వేయడం జరిగిందని అన్నారు. ఆయన గతంలో ప్రజల కోసం చేసిన సేవలను, భవిష్యత్తులో అమలు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అయన అభ్యర్థిత్వం ప్రజా సంక్షేమానికి అనుకూలమని అన్నారు. అలాగే, యువత హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలకు పట్టం కట్టే నాయకుడిగా నరేందర్ రెడ్డి ప్రజలు ఆదరించాలని తద్వారా పట్టభద్రులకు ప్రభుత్వ పక్షాన అండగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మావల మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మావల యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, అడెల్లు, లక్ష్మన్న, దినేష్, హక్కిపలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని లాల్ పీచ్ లో హటాహసంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్





అమృత్ తెలంగాణ బోథ్ న్యూస్ మండల కేంద్రంలోని లాల్ పీచ్ లో హటాహసంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్క క్రీడాకారులకు గెలుపు ఓటమి అనేది సహజం క్రీడాల గురించి క్రీడాకారుల గురించి ప్రస్తావిస్తూ తమ యొక్క అమూల్య సందేశాన్ని ఇచ్చారు ఎమ్మెల్యే అనిల్ జాధవ్. ఈ యొక్క లాల్ పీచ్ లో స్థానిక మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ సమక్షంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ఇచ్చోడ మండలం చెందిన క్రికెట్ క్రీడాకారులకు ప్రథమ బహుమతి అందించారు ద్వితీయ బావుమతి బోథ్ మండలానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు అందించారు స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో తమ యొక్క లక్ష్యాన్ని గమ్యాన్ని చేరుకోవడానికి అనునిత్యం క్రీడలను కసరత్తు చేయాల్సి ఉంటుందని బోద్ నియోజర్గంలోని యువత తమ యొక్కసత్తా చాటడానికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ యొక్క ఆశయాలను నెరవేర్చడానికి కృషి పట్టుదలతో ముందుకు వెళ్తారని సురేందర్ యాదవ్ అన్నారు..

# గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




సమస్యలను మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్




సమావేశం హాజరైన మున్సిపల్ అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వీధి కుక్కల వల్ల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కుటున్నందున వాటి నియంత్రణకు మున్సిపల్, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వీధి కుక్కలను పట్టుకునే బృందాలను ఏర్పాటు చేసి, వాటిని పునరావాసకేంద్రాలకు తరలించి, జనాభా నియంత్రణకు శస్త్రచికిత్సలు నిర్వహించాలని, అనంతరం వాటిని జనావాసాలకు దూరంగా రిజర్వు ఫారెస్ట్ లలో విడిచిపెట్టాలని సూచించారు. వీధి కుక్కల పట్టివేతకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కుక్క కాట్లకు గురై ఆసుపత్రులకు వచ్చే బాధితులకు వ్యాక్సిన్లు వేసి, మెరుగైన చికిత్సలను అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సంబంధిత వ్యాక్సిన్ లను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలెవరు వీధి కుక్కల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీరు దొరకక కుక్కలు మరింత ఆగ్రహంతో ఉంటాయని, వాటికి పలు ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఈఈ పిఆర్ టి.శంకరయ్య, పశుసంవర్ధక అధికారి బాలిక్ అహ్మద్, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవిదాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్ బ్యాంక్ ఇండియా వారి ఆద్వర్యం లో ఆర్థిక , అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన 2 కె రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా.










రిజర్వ్ బ్యాంక్ ఇండియా వారి ఆద్వర్యం లో ఆర్థిక , అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన 2 కె రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా .

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బ్యాంక్ ల ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని ప్రత్యేకంగా మహిళలు , మహిళా యువత బ్యాంక్ ల ఆర్థిక అక్షరాస్యత పై సంపూర్ణ అవగాహన కలిగి పోదుపుతో పాటు బ్యాంక్ ల ద్వారా అర్థిక స్వావలంభనాన్ని పొంది తమ తమ కుటుంభ అర్థిక స్థితిగతులను మెరుగు పరుచుకోవాలని ఆన్నారు. రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా వారు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఇందిర ప్రియదర్శిని స్టేడియం నుండి 500 వందల మంది మహిళలతో 2K రన్ ర్యాలీ ప్రారంభించడం జరిగింది. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాంధించేల బ్యాంక్ రుణాలు అందించాలని సూచించారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని , వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను నిన్న ఆవిష్కరించడం జరిగిందన్నారు ఆర్థిక అక్షరాస్యత కింద జిల్లాలో చేపట్టే కార్యక్రమాల గురించి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ప్రధానంగా పొదుపు పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయాలని, అవగాహన ర్యాలీలు, వినియోగదారులతో ఆర్థిక అక్షరాస్యత సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో LDM ఉత్పల్ కుమార్, TGB రీజనల్ మెనెజర్ ప్రభుదాస్,dyso వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్ ల రాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఉపాధ్యాయ పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలకు వినియోగించే బ్యాలెట్ బాక్సుల రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్స్ ల రాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అందించబోవు ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. 25 మంది సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల సామాగ్రిని రవాణా చేసే వాహనాలన్నింటికీ జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో కండిషన్లో ఉన్న వాహనాలను వినియోగించాలన్నారు. అదనంగా వాహనాలను, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, బైంసాల ఆర్డిఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, తహసిల్దార్ రాజు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుబీర్ తహసీల్దార్ గాబాధ్యతలు తీసుకున్నరాంచందర్

కుబీర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుబీర్ తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న రామ్ చందర్ మంగళవారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇంత కాలం ఇంచార్జ్ తహసీల్దార్ గా పని చేసిన అశోక్ బైంసా డిప్యూటీ తహసీల్దార్ వెళ్లిపోవడం తో ఆయన స్థానంలో హైదరాబాద్ కమిషనర్ సర్వే సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ గా పని చేసి కుబీర్ మండల తహసీల్దార్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులకు మరియు




యువకులకు సంబదించిన పనులను త్వరిత గతిన చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. దింతో కార్యాలయంలో ఉన్న గదులను పరిశీలించి సిబ్బంది తో అడిగితెలుసుకున్నారు.

# తునికాకు సేకరణ చర్యలు చేపట్టాలి..

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: అటవీ ప్రాంతాల్లో తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ ఎంఎల్,మాస్ లైన ఆద్వర్యంలో ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ కు,ఎఫ్ఆర్ఓ మురళి లకు నాయకులు గోకినపల్లి ప్రభాకర్ వినతి పత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ తునికాకు యూనిట్లను వేలం పాటలు నిర్వహించడం,లేదా ప్రభుత్వమే సేకరించడంగాని,తునికాకు సీజన్ ప్రారంభించాలని, తునికాకు మోడెం నరికించే పనులు విస్తృతంగా చేపట్టాలని అన్నారు.తద్వారా ఆదివాసీలకు,ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని,50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని,గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని,బీమా సౌకర్యం కల్పించాలని,కల్లా ల్లో మంచినీరు,వైద్య సౌకర్యం కల్పించాలని,కల్లా ల్లో జరిగే పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచాలని,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,దానికి అనుబంధంగా నిలువ గోదాములు నిర్మించాలని కోరారు.



# పట్టభద్రుల పక్షాన పోరాడే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి

ముధోల్ :అమృత్ తెలంగాణ: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడే వ్యక్తిత్వం ఉన్న బిజెపి పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్ ధర్మపురి సుదర్శన్, తాటేవర్ రమేష్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ప్రయివేటు పాఠశాలను సందర్శించి నిరుద్యోగులను, పట్టభద్రు లను వారు కలిశారు.కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇస్తా నన్న నిరుద్యోగ భృతి ఏమైందని, నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు. ప్రయివేటు జూనియర్ కళాశాలలో



యాజమాన్యాలు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవగానే ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తామని చెప్పి వారిని మోసగించారన్నారు. నిరుద్యోగులు, ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాల తరఫున శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక అయిన చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పట్టభద్రులను అభ్యర్థించారు.

# రిమ్స్ ఆసుపత్రి లో సదరం క్యాంప్ ఏర్పాటుకు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.






మంగళవారం పట్టణం లోని రిమ్స్ ఆసుపత్రిలో సదరం క్యాంప్ ఏర్పాటు చేయుటకు నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మంగళవారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి సదరం క్యాంపు నూతన భవనం లో ఏర్పాటు చేయుటకు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా అంగవైకల్యం కలిగిన వారిని పరీక్షించడం జరుగుతుందని, ఇప్పటి వరకు కొన్ని రకాల వాటిని పరీక్షించడం జరిగిందనీ, భవిష్యత్తులో 21 రకాల అంగవైకల్యం గల వారిని గుర్తించే అవకాశం ఉందని, అందులో ఆర్థో, /, మానసిక న్యూరోలజిస్ట్, తదితర వాటిని గుర్తించే అవకాశంఉందని, ఇదివరకు స్లాట్ బుక్ నిర్వహించడం జరిగిందనీ, ఇప్పుడు UDID అప్రూవల్ అయిన తరువాత ఎక్కువ మందికి సదరం క్యాంపులో నిర్ధారణ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని రకాల పరీక్షలకు రిమ్స్ ఆసుపత్రిలో అనుకూలంగా ఉందని తెలిపారు ఈ సందర్భంగా కొత్త భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇందులోనే సదరం క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్, drdo రవీందర్, acdpo మిల్కా, తదితరులు ఉన్నారు.

# డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి

హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో పర్యటించారు. పట్టణ ఎంట్రన్స్ లో హుస్నాబాద్ పట్టణం మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించారు. రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను, నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు.

అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు మరియు మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ మరియు ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, తాసిల్దార్ రవీందర్ రెడ్డిలు ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

# అప్రమత్తతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చు



దౌల్తాబాద్ :అమృత్ తెలంగాణ: సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు.మంగళవారం దౌల్తాబాద్ మండలం మహమ్మద్ షాపూర్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకం, మహిళల రక్షణ, షీ టీమ్స్ పనితీరు వంటి అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉ ంటుందన్నారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. యువత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిసకావద్దన్నారు. డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి




దౌల్తాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలలు,గురుకులలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరిపల్లి బందారం మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాల అంగన్ వాడి కేంద్రాలను సందర్శించారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో మాట్లాడారు.వార్షిక పరీక్షలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజంగానే పరీక్షలు అంటే భయం ఉంటుందని అనవసర భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. క్రమ పద్ధతిలో చదువుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతిలో వందశాతం సాధించే విధంగా విద్యార్థిలను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల తరగతి గదుల నిర్వహణ, వంట సామాగ్రి, భోజన వసతుల ఏర్పాటు, నీటి సరఫరాను పరిశీలించారు. భోజనంలో గుడ్లు, క్యారెట్, బీట్రూట్, వంటివి తప్పనిసరిగా అందించాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.అనంతరం బందారం అంగన్వాడి కేంద్రంలో సందర్శించి పలు సూచనలు చేశారు.చిన్నారులకు, గర్భిణీ బాలింత మహిళకు నాణ్యమైన పోషకాహారం మెనూ ప్రకారం అందించాలన్నారు. చిన్నారుల సంరక్షణ భాధ్యత మన పై ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసిల్దార్ చంద్రశేఖర రావు, ఎంజేపి ప్రధానోపాధ్యాయులు స్రవంతి, మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు, ఏపీవో రాజు, పిఆర్ఏఈ రాంకుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజ, వివిధ శాఖల అధికారులు,పంచాయితీ కార్యదర్శి, ఉ పాధ్యాయులు, అంగన్వాడి టీచరు తదితరులు పాల్గొన్నారు.

# బేబీ చాలా కాన్ఫిడెంట్ గా ఉందిగా..!




షార్ట్ ఫిలిమ్స్ యూట్యూబ్ సీరీస్ లు చేసి ప్రేక్షకులకు దగ్గరైన వైష్ణవి చైతన్య బేబీ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటింది. షార్ట్ ఫిలిమ్స్ యూట్యూబ్ సీరీస్ లు చేసి ప్రేక్షకులకు దగ్గరైన వైష్ణవి చైతన్య బేబీ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటింది. ఇంతకుముందు సినిమాల్లో చిన్నా చితకా పాత్రలు చేసిన ఈ అమ్మడు బేబీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగు అమ్మాయి హీరోయిన్ గా తొలి సినిమాతో ఈ రేంజ్ సక్సెస్ అందుకోవడం మిగతా వారికి ఎంకరేజింగ్ గా ఉ ంటుందని అనిపించింది. ఐతే బేబీ తర్వాత వైష్ణవి కెరీర్ మాత్రం ఆశించిన విధంగా లేదని చెప్పొచ్చు. బేబీ హిట్ తో ఐదారు సినిమాల ఛాన్స్ లు వస్తాయని ఊహించగా ఆ రేంజ్ రాలేదు. మరోపక్క చేసిన లవ్ మీ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. దాని వల్ల బేబీ వల్ల వచ్చిన క్రేజ్ కన్నా లవ్ మీ ఫ్లాప్ వల్ల వచ్చిన బ్యాడ్ టాక్ వైష్ణవి చైతన్య కెరీర్ మీద పడింది. ఐతే ప్రస్తుతం అమ్మడు సిద్ధు జొన్నలగడ్డతో జాక్ సినిమా చేస్తుంది. ఈ సినిమా విషయంలో అమ్మడు చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. జాక్ సినిమా టీజర్ తోనే సినిమా ఎలా ఉంటుందో శాంపిల్ చూపించారు. ఐతే లవ్ మీ ఇచ్చిన షాక్ వల్ల బేబీ వైష్ణవి కెరీర్ ఇప్పుడు సిద్ధు జాక్ మీద ఆధారపడి ఉ ంది. ఆ సినిమా సక్సెస్ అయితేనే అమ్మడికి మరిన్ని ఛాన్స్ లు వస్తాయి. ఒకవేళ అది తేడా కొడితే మాత్రం కెరీర్ రిస్క్ లో పడినట్టే అవుతుంది. ఐతే వైష్ణవి చైతన్య మాత్రం జాక్ సినిమా మీద చాలా నమ్మకంగా ఉంది. టిల్లు స్క్వేర్ తో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకున్న సిద్ధు నుంచి నెక్ట్స్ వస్తున్న సినిమా జాక్ కాబట్టి ఆ సినిమాను కూడా టిల్లు ఫ్యాన్స్ ఎంజాయ్ చేసేలానే తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ జాక్ సినిమా ఈ సమ్మర్ కి రిలీజ్ అవుతుంది. భాస్కర్ సినిమా అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టుగా ఉంటుంది. మరి జాక్ తో వైష్ణవి కోరుకుంటున్న హిట్ దక్కుతుందా లేదా అన్నది చూడాలి. బేబీతో వచ్చిన క్రేజ్ తో ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా ఓకే చేయకుండా బేబీ వైష్ణవి ఆచి తూచి అడుగులు వేస్తుంది. ఐతే అమ్మడి కెరీర్ లో మరో హిట్ పడితేనే కానీ వరుస అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు.

# ఆ రేంజ్ కి వెళ్లడానికి చౌదరి బ్యూటీకి ఛాన్సుందా!



సౌత్ నుంచి నార్త్ కి వెళ్లి ఈరేంజ్ లో సక్సెస్ అయింది ఐశ్వర్యారాయ్, దీపికా పదుకొణే తర్వాత రష్మికనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. సాయి పల్లవి, రష్మికా మందన్నా సినిమా ఇండస్ట్రీలో ఎంత పెద్ద సక్సెస్ అయ్యారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. వాళ్లకొచ్చిన పేరు, తీసుకుంటోన్న పారితోషికం, చేస్తోన్న సినిమాలు చూస్తే కెరీర్ పరంగా వాళ ్ళ ఏస్థాయిలో ఉన్నారన్నది అంచనావేయొచ్చు. టాలీవుడ్ సహా బాలీవుడ్ లోనూ గొప్ప చిత్రాల్లో నటిస్తున్నారు. సౌత్ నుంచి నార్త్ కి వెళ్లి ఈ రేంజ్ లో సక్సెస్ అయింది ఐశ్వర్యారాయ్, దీపికా పదుకొణే తర్వాత రష్మికనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. రిలీజ్ తర్వాత సాయి పల్లవి కూడా వాళ్ల సరసన చేరుతుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. మరి రష్మిక, సాయిపల్లవి సరసన మీనాక్షి చౌదరి కూడా చేరుతుందా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. మీనాక్షిలో ప్రతిభని త్రివిక్రమ్ తొలి సినిమా రిలీజ్ కి ముందే కేవలం ప్రోమోస్ చేసే డిసైడ్ చేసేసాడు. తనకి ఇండస్ట్రీలో మంచి భవిష్యత్ ఉంటుందని. ఆయన అన్నట్లే మీనాక్షి టాలీవుడ్ లో సక్సెస్ అయింది. అగ్ర హీరోల చిత్రాల్లో అవకాశాలు అందుకుంటుంది. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' విజయంతో ఏకంగా 300 కోట్ల వసూళ్ల చిత్రంలోనూ భాగమైంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న 'విశ్వంభర'లో కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్ ఛాన్స్ కాదు గానీ...అంతకు మించిన బలమైన పాత్రలో మెప్పిస్తుందని టీమ్ చెబుతుంది. సినిమాల సంగతి పక్కన బెడితే? మీనాక్షి చౌదరి కూడా సాయి పల్లవి తరహాలో గ్లామర్ క్వీన్ కాదు. ఎంతో డీసెంట్ డ్రెస్సింగ్ సెన్స్ తో అలరిస్తుంది. ఆన్ స్క్రీన్ పైనా గ్లామర్ పాత్రలకు మరీ అంత ఛాన్స్ ఇవ్వలేదు. స్కిన్ షో వరకూ పరిమితం. అంతకు మించి బోర్డర్ దాటుతున్నట్లు కనిపించలేదు. నటిగా సక్సెస్ అవ్వాలంటే తెరపై అందంగా మాత్రమే కనిపించాల్సిన పనిలేదని...ఎంచుకునే పాత్రలు...నటన మాత్రమే గొప్ప స్థానంలో నిలబెడతాయి? అన్న వ్యాఖ్యలతోనూ మీనాక్షి లో కమిట్ మెంట్ ప్రశంసించ దగ్గది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకునే కొనసాగుతున్నాని తెలిపింది. మరి ఇవన్నీ మీనాక్షిని స్టార్ భామల సరసన కూర్చబెడతాయా? లేదా? అన్నది చూడాలి.

# బాబాయ్ తర్వాత అబ్బాయితో.. దబిడి దిబిడి!




ముఖ్యమైన లేడీ పోలీస్ పాత్రలో ఊర్వశి రౌతేలా నటించారు. ముగ్గురిలోకి ఊర్వశి రౌతేలా పాత్ర ఎక్కువగా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందిన 'డాకు మహారాజ్' సినిమా గత నెలలో సంక్రాంతి కానుకగా ప్రేక్షకలు ముందుకు వచ్చింది. డాకు మహారాజ్‌లో మొత్తం ముగ్గురు హీరోయిన్స్ నటించారు. బాలకృష్ణ భార్య పాత్రలో ప్రగ్యా జైస్వాల్ నటించగా, విలన్ భార్య పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ నటించారు. ముఖ్యమైన లేడీ పోలీస్ పాత్రలో ఊర్వశి రౌతేలా నటించారు. ముగ్గురిలోకి ఊర్వశి రౌతేలా పాత్ర ఎక్కువగా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. అంతే కాకుండా ఆమెతో బాలకృష్ణకు ఉ న్న దబిడి దిబిడి సాంగ్ ఓ రేంజ్‌లో కుమ్మేసింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించిన డాకు మహారాజ్ సినిమా ఊర్వశి రౌతేలాకు మంచి పాత్రలను తెచ్చి పెడుతుంది. బాలీవుడ్‌లో ఇప్పటికే రెండు మూడు సినిమాలకు కమిట్ అయిందనే వార్తలు వస్తున్నాయి. తాజాగా ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో ఊర్వశి రౌతేలా నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది.

కనుక ఊర్వశి రౌతేలా కీలక పాత్రలో కనిపించడంతో పాటు ఒక ఐటెం సాంగ్‌లోనూ కనిపించే అవకాశాలు ఉన్నాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# మాస్ కా దాస్ తో డ్రాగన్ బ్యూటీ..?



రీసెంట్ గా రిలీజైన ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ అదే తెలుగులో రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలో నటించిన కయదు లోహార్ కి తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. రీసెంట్ గా రిలీజైన ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ అదే తెలుగులో రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలో నటించిన కయదు లోహార్ కి తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. సినిమా సక్సెస్ లో కథ కథనం ఎంత ఇంపార్టెంటో నటీనటులు కూడా అంతే ప్రాముఖ్యత వహిస్తారు. ఈ క్రమంలో డ్రాగన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ ఒక హీరోయిన్ గా నటించగా సెకండ్ హాఫ్ లో కయదు లోహార్ ఎంట్రీ అదిరిపోతుంది. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాలో కయదు ఆడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఐతే కయదు లోహార్ తొలి సినిమా డ్రాగన్ అనుకుంటున్నారు కానీ అమ్మడు ఆల్రెడీ నాలుగేళ్ల నుంచి సినిమాలు చేస్తుంది. 2021 లో కన్నడలో ముగిల్పేటే సినిమాలో నటించిన అమ్మడు 2022 లో శ్రీ విష్ణుతో అల్లూరి సినిమాలో కూడా నటించింది. ఐతే ఆ సినిమా సరిగా ఆడకపోవడం వల్ల అమ్మడిని ఎవరు పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు డబ్బింగ్ సినిమా డ్రాగన్ తో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. తెలుగు యూత్ ఆడియన్స్ అయితే కయదు ఫ్యాన్స్ గా మారిపోయారు. పర్ఫెక్ట్ బాడీ షేప్ తో కుర్రాళ్లకు పిచ్చెక్కించేలా ఉంది ఈ అమ్మడు. గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా టాలెంట్ చూపిస్తున్న ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో లక్కీ ఛాన్స్ అందుకుంది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అనుదీప్ కెవి కాంబినేషన్ లో ఫంకీ సినిమా వస్తు ఈ సినిమాలో హీరోయిన్ గా మొన్నటిదాకా ఆషిక రంగనాథ్, కృతి శెట్టిల పేర్లు వినపడ్డాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com